క్లుప్తంగా

ఘనంగా జగన్నాథస్వామి పండగ



ఘటాలు ఊరేగిస్తున్న గ్రామస్తులు

బుచ్చెయ్యపేట: విజరామరాజుపేటలో జగన్నాథస్వామి పండగను శనివారం గ్రామస్తులు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ప్రతి ఇంటి నుంచి కడవలతో తాచేరు నదిలో నీరు పట్టుకుని స్వామి ప్రతిమ వరకు డప్పులు, వాయిద్యాలు, నేల డాన్స్‌లతో ప్రదర్శనగా వెళ్లారు. జగన్నాథస్వామి విగ్రహ ప్రతిష్ఠ వద్ద వంటలు వండి మొక్కులు తీర్చుకున్నారు. సర్పంచ్ విజయ్‌కుమార్, కో ఆపరేటివ్ అధ్యక్షుడు ఎల్లపు గోవింద తదితరులు పాల్గొన్నారు.

కె.జె.పురంలో..

మాడుగుల రూరల్: కె.జె.పురంలో శనివారం జగన్నాథస్వామి అండీళ్ల పండగను అత్యంత ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులంతా తాచేరు నదికి ఊరేగింపుగా వెళ్లి నీటితో అండీళ్లను నింపుకుని, వాటిలో ఇళ్లలో పరమాన్నం వండి భక్తులు, బంధువులకు వడ్డించారు.

స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం

మాకవరపాలెం: ప్రమాదంలో మృతి చెందిన స్నేహితుడు కుటుంబానికి తోటి స్నేహితులు సాయం అందించారు. రాచపల్లికి చెందిన బేతా గోవింద(39) మే 18న రాత్రి శెట్టిపాలెం వద్ద జరిగిన బైక్ ప్రమాదంలో మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. గోవిందతో కలిసి చదువుకున్న స్నేహితులు మాకవరపాలెం, తామరం, రాచపల్లికి చెందిన గోవింద, శ్రీను, బంగారుబాబు, దొర, చిరంజీవి, రమేష్ శనివారం రూ.50,000 నగదును మృతుడి భార్య నాగమణికి అందజేశారు.

వెదురుపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో విచారణ

నాతవరం: మండలంలో వెదురుపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో కార్యకర్త ఎ.లక్ష్మి, ఆయా నారాయణమ్మ గత నెల 28న ఘర్షణ పడిన ఘటనపై జిల్లా అధికారులకు ఫిర్యాదులు అందాయి. దీనిపై శనివారం ఐసీడీఎస్ పీడీ అనంతలక్ష్మి, సీడీపీవో శ్రీగౌరీ అంగన్‌వాడీ కేంద్రంలో విచారణ చేపట్టారు. ముందుగా కేంద్రంలో ఉన్న చిన్నారులను జరిగిన సంఘటనపై ఆరా తీశారు.తర్వాత గర్భిణులు, బాలింతలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అనంతలక్ష్మి మాట్లాడుతూ ఈ ఘటనపై నివేదికను కలెక్టరు పంపిస్తామన్నారు. ఐసీడీఎస్ సూపర్‌వైజరు విజయలక్ష్మి, బీపీఎం కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

కస్పా పొలాలకు పెద్దేరు నీరు విడుదల



నీరు విడుదల చేస్తున్న నాయకులు

బుచ్చెయ్యపేట: మండలంలోని కస్పా పొలాలకు పెద్దేరు రిజర్వేయర్ నీరు గేటు ఎత్తి విడుదల చేశారు. వడ్డాది, చిన అప్పనపాలెం, పోలేపల్లి, దిబ్బిడి, బుచ్చెయ్యపేట, గౌరీపట్నం, బంగారుమెట్ట, ఎల్‌బీ పురం తదితర గ్రామాలకు చెందిన 1,600 ఎకరాల కస్పా పొలాలు, ఖరీఫ్, రబీ వరి పంటలకు పెద్దేరు రిజర్వాయర్ నుంచి ప్రతి ఏటా సాగునీరు అందించాలి. జూలై రావడంతో పలు గ్రామాల్లో రైతులు వరి ఆకుపోతలు వేస్తున్నారు. వర్షం కురవకపోవకపోగా ఎండలు మండిపోవడంతో అధికారులు ముందుగా రైతుల వరి ఆకుపోతలకు ఆటంకం లేకుండా కస్పా కాలువ ద్వారా సాగు నీరు విడుదల చేశారు. శనివారం వడ్డాదిలో కస్పా నీటి సంఘం మాజీ అధ్యక్షుడు దొండా పెద గోవింద పలు గ్రామాల రైతు సంఘ నాయకులతో కలిసి పూజలు చేసి గేట్లు ఎత్తి నీరు విడుదల చేశారు. దీంతో కస్పా కాలువ నిండుగా ప్రవహిస్తోంది.

అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి

మాడుగుల: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు అన్నారు. మండలంలోని ఎం.కృష్ణాపురం దళిత వాడలో మొల్లి అప్పారావు ఆర్థిక సాయంతో భీమ్‌రామ్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేడ్కర్ విగ్రహాన్ని శనివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. నేటి యువత బాబాసాహెబ్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. ఎంపీపీ వేమవరపు రామధర్మజ, వైస్ ఎంపీపీ తాళ్లపురెడ్డి రాజరామ్, మాడుగుల సర్పంచ్ ఎడ్ల కళావతి, డెయిరీ డైరెక్టర్ శీరంరెడ్డి సూర్యనారాయణ, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

'పరిశ్రమల ఏర్పాటుపై దృష్టి'

రావికమతం: సూక్ష్మ పరిశ్రమల ఏర్పాటుపై యువత దృష్టి సారించాలని ఉద్యాన వన శాఖాధికారి భానులీలావతి సూచించారు. పీఎం సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమల ఏర్పాటుపై కొత్తకోట కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ యూనిట్‌కు అయ్యే ఖర్చులో 10 శాతం పెట్టుబడి పెడితే సరిపోతుందన్నారు.

సాక్షి
మీరు సాక్షి చందాదారులుగా చేరదలుచుకున్నారా!
లేదా మీకు పేపరు అందటంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయా!
సంప్రదించవలసిన నెంబరు
9966329167, 9912440601

ప్రజా సేవే సీఎం జగన్ ధ్యేయం

- జగనన్న సురక్ష కార్యక్రమం ఒక నిదర్శనం
- ధ్రువపత్రాలు అందుకుని సంతోషం వ్యక్తం చేసిన ప్రజలు



గ్రామసభలో లబ్ధిదారులకు సర్టిపికేట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే ఉమా శంకర్ గణేష్



కేజేపురంలో కుల ధ్రువీకరణ పత్రాలు అందిస్తున్న డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు



జగనన్న సురక్ష గ్రామ సభలో ధృవపత్రాలందిస్తున్న విప్ ధర్మశ్రీ తదితర్లు



గ్రామ సభలోనే దృవపత్రాల ప్రింట్‌లు తీసి ఇస్తున్న సచివాలయ సిబ్బంది



ఎ.కోడూరులో యువకులకు సర్టిఫికెట్‌లు అందిస్తున్న అనురాధ

రావికమతం: ప్రజా సేవ చేయడమే తమ ధ్యేయమన్నట్టుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి శ్రమిస్తున్నారని, అందుకు నిదర్శనం జగనన్న సురక్ష కార్యక్రమమని ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ అన్నారు. జగనన్న సురక్ష గ్రామ సభలు శనివారం టి.అర్జాపురం-1, పి.పొన్నవోలు గ్రామాల్లో జరిగాయి. టి.అర్జాపురం గ్రామ సభలో ధర్మశ్రీ మాట్లాడుతూ వారం రోజులుగా అర్జీదారుల దరఖాస్తులను పరిశీలించి ఒకే రోజు 952 ధ్రువపత్రాలను గ్రామ సభలో ఉచితంగా ఇవ్వడం దేశ చరిత్రలో ఎక్కడా లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పైల రాజు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ముక్కా మహాలక్ష్మినాయుడు, పార్టీ నాయకుడు తలారి ఆదిమూర్తి, వైస్ ఎంపీపీ మత్స భవాని ప్రసాద్, సర్పంచ్ విరోధి రాజారావు, మండల స్పెషలాఫీసర్ రవికిరణ్, తహసీల్దార్ మహేశ్వరరావు, ఎంపీడీవో వెంకన్నబాబు పాల్గొన్నారు.

బుచ్చెయ్యపేట: మంగళాపురం గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ పాల్గొని 472 మందికి పలు ధ్రువ పత్రాలు అందజేశారు. ఎంపీపీ దాకవరపు నాగేశ్వరి దేవి, డెయిరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ, మండల సచివాలయ కన్వీనర్ కోరుకొండ అప్పలనాయుడు, సర్పంచ్ కంటే పద్మరేఖ వెంకట్, ఎంపీటీసీ పత్తి అప్పలనరస కృష్ణ, తహసీల్దార్ వెంకటేశ్వరరావు, ఎంపీడీవో సువర్ణరాజు పాల్గొన్నారు.

కె.కోటపాడు : మండలంలో ఆర్లి, ఎ.కోడూరు గ్రామ సచివాలయాల వద్ద జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వమించారు. వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం అనకాపల్లి జిల్లా అధ్యక్షురాలు, జెడ్పీటీసీ సభ్యురాలు ఈర్లె అనురాధ, ఎంపీపీ రెడ్డి జగన్‌మోహన్ పాల్గొని లబ్ధిదారులకు ధ్రువ పత్రాలు అందజేశారు. ఆర్లి గ్రామంలో కుల, ఆదాయ, ఎఫ్ఎంసీ, రేషన్‌కార్డులు, పాస్‌పుస్తకాలు, ఆధార్ అప్‌డేట్‌కు 180 మంది, ఎ.కోడూరులో సచివాలయంలో 124 మంది దరఖాస్తులు చేసుకోగా అందరికీ ధ్రువపత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారిణి నాగలక్ష్మి, తహసీల్దార్ జె.రమేష్‌బాబు, ఎంపీడీవో శచీదేవి, సర్పంచ్ బోకెం సందీప్ పాల్గొన్నారు.

రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు

నాతవరం: రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం జగన్‌కు దక్కుతుందని ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ అన్నారు. మండలంలో మర్రిపాలెం పంచాయతీలో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. సర్పంచ్ మంకు రమణమ్మ అధ్యక్షతన జరిగిన గ్రామ సభలో సురక్ష కార్యక్రమం ద్వారా నియోజకవర్గంలో నాలుగు మండలాల్లో 8 సచివాలయాల్లో తొలి రోజు 3650 మంది లబ్ధిదారులకు వివిధ ధ్రువ పత్రాలు అందజేశామన్నారు. నర్సీపట్నం ఆర్డీవో హనుమంత వెంకట జయరామ్ సురక్ష కార్యక్రమం విధి విధానాలు, ప్రజలకు అందించే సేవలపై అవగాహన కల్పించారు. చమ్మచింత సచివాలయం వద్ద ఎంపీడీవో హనుమంత రావు ఆధ్వర్యంలో ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి లబ్ధిదారులకు ధ్రువ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు కాపారపు అప్పలనర్స, వైస్ ఎంపీపీలు పైల సునీల్, మైనం శ్రీనాగగోపి, పార్టీ మండల అధ్యక్షుడు లగుడు నాగేశ్వరరావు, నర్సీపట్నం మున్సిపాలిటి వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

నర్సీపట్నం: మున్సిపాలిటీ 17వ సచివాలయంలో తొలి రోజు నిర్వహించిన జగనన్న సురక్ష క్యాంపులో ఎమ్మెల్యే గణేష్ పాల్గొని పలువురి లబ్ధిదారులకు ధ్రువ పత్రాలు అందజేశారు. 513 మంది దరఖాస్తులు చేసుకుంటే 500 మందికి సర్టిఫికెట్లు అందజేశామని ఎమ్మెల్యే తెలిపారు.

రోలుగుంట: మండలంలో నిండుగొండ, కుసుర్లపూడి గ్రామాల్లో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమాల్లో ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ, మండల ప్రత్యేకధికారి బి.ప్రసాదరావు పాల్గొని 511 మంది అర్జీదారులకు ధ్రువపత్రాలు అందజేశారు. సర్పంచ్ శెట్టి సంధ్య, ఎంపీపీ శ్రీనివాసరావు, ఏవో లక్ష్మి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

గొలుగొండ: మండలంలో నాగాపురం, ఏటిగైరంపేట గ్రామంలో జగనన్న సురక్ష శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సీపట్నం మార్కెట్ యార్డు చైర్మన్ చిటికెల భాస్కరనాయుడు, జెడ్పీటీసీ సభ్యుడు సుర్ల గిరిబాబు, ఎంపీపీ జగ్గలపు మణికుమారి మాట్లాడుతూ ఈ రెండు పంచాయతీల్లో 807 మందికి వివిధ ధ్రువ పత్రాలు అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఆనందరావు, ఎంపీడీవో డేవిడ్‌రాజు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు లెక్కల సత్యానారాయణ, నాగాపురం సర్పంచ్ యలమంచిలి రఘురాం, జిల్లా ఎస్సీ సెల్ విభాగం అధ్యక్షురాలు లోచల సుజాత, వైస్ ఎంపీపీ సుర్ల బాబ్జి పాల్గొన్నారు.

చీడికాడ: మండలంలోని అప్పలరాజుపురంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు పరిశీలించారు. ప్రజలకు ధ్రువ పత్రాల జారీ ప్రక్రియపై ఆరా తీశారు. పలువురు లబ్ధిదారులకు ఆయన ధ్రువ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ పరిశీలకుడు ఉరికూటి అప్పారావు, ఎంపీపీ కురచా జయమ్మ, జెడ్పీటీసీ సభ్యులు లాలం శారదాజానకీరాం, సర్పంచ్ చుక్కా అప్పలనాయుడు, తహసీల్దార్ బి.వి.రాణి, ఎంపీడీవో జయప్రకాష్ పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో ప్రజలకు మేలు

మాడుగుల రూరల్ : జగనన్న సురక్ష కార్యక్రమంతో ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు అన్నారు. మండలంలో కేజేపురం గ్రామంలో శనివారం జరిగిన జగనన్న సురక్షా శిబిరంలో ఆయన మాట్లాడారు. ప్రజలకు సకాలంలో సేవలు అందించడమే ఈ కార్యక్రమం లక్ష్యమన్నారు. అనంతరం 230 మందికి కుల, తదితర ధ్రువ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి జి.ప్రభాకరరావు, ఎంపీడీవో మీణాకుమారి, సర్పంచ్ జామి రమణబాబు, వైఎస్సార్ సీపీ నాయకులు కాళ్ళరాము, ఆదారి కన్నారావు, కాళ్ళ అప్పలనాయుడు పాల్గొన్నారు.



రాచపల్లిలో దరఖాస్తుదారులకు ధ్రువీకరణ పత్రం అందిస్తున్న జేసీ జాహ్నవి

ప్రతిష్టాత్మకంగా జగనన్న సురక్ష

మాకవరపాలెం: జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకుందని జేసీ జాహ్నవి అన్నారు. మండలంలోని రాచపల్లి, తామరంలో జగనన్న సురక్ష శిబిరాలు నిర్వహించారు. రాచపల్లి శిబిరాన్ని జేసీ పరిశీలించారు. అనంతరం దరఖాస్తుదారులకు ఆమె ధ్రువ పత్రాలు అందజేశారు. తామరంలో వైస్ ఎంపీపీలు రుత్తల లక్ష్మి, తుల్లు రాజారావు, రాచపల్లిలో జెడ్పీటీసీ సభ్యురాలు పెట్ల సత్యవేణి, పార్టీ అధ్యక్షుడు రుత్తల శ్రీనివాస్, సచివాలయ కన్వీనర్ చిటికెల రమణ పాల్గొని ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, సురక్ష ఉద్దేశ్యాన్ని ప్రజలకు తెలియజేశారు. రాచపల్లిలో 582, తామరంలో 450 ధ్రువీకరణ పత్రాలు అందించినట్టు ఎంపీడీవో అరుణశ్రీ, తహసీల్దార్ ప్రసాద్ తెలిపారు.

రోలుగుంట: కుసుర్లపూడి గ్రామంలో జరిగిన జగనన్న సురక్ష శిబిరాన్ని జేసీ జాహ్నవి, ట్రైనీ కలెక్టర్ దాత్రి రెడ్డి పరిశీలించారు. వచ్చిన దరఖాస్తులపై పంచాయతీ కార్యదర్శి సుబ్బారావుని ఆరా తీశారు. ఈ కార్యక్రమాలను విధిగా పర్యవేక్షించాలని ఇన్‌చార్జి ఈవోపీఆర్డీవో రవికిరణ్‌ను ఆదేశించారు. వీఆర్వో బి.శ్రీనివాసరావు, సర్పంచ్ మద్దు అప్పలనాయుడు పాల్గొన్నారు.

వన్‌బీ వెంటనే ఇచ్చేశారు..



బ్యాంకు రుణం నిమిత్తం మా భూములకు సంబంధించి వన్‌బీ పత్రాలు అడిగాను. అధికారులు స్వయంగా ఇవ్వడం చాలా సంతోషంగా ఉంది. ఒక్క పైసా తీసుకోలేదు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి తీసుకున్న నిర్ణయం ప్రజలకు అనేక రకాలు మేలు జరుగుతుంది.

– అప్పన సత్యనారాయణ, రైతు, చమ్మచింత

ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ మంజూరు



మా అమ్మ గాడి యర్రయ్యమ్మ ఏడాదిన్నర క్రితం మరణించింది. ఆమె పేరున ఉన్న ఆస్తులను మా ఇద్దరి అన్నదమ్ముల పేరున నమోదు చేయించుకునేందుకు ఫ్యామిలీ మెంబర్స్ సర్టిఫికెట్ అవసరమైంది. గతంలో ఈ సర్టిఫికెట్ కోసం రెవెన్యూ కార్యాలయాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉండేది. ప్రస్తుతం జగనన్న సురక్ష కార్యక్రమం కారణంగా మా ఇంటికి వలంటీర్ వచ్చి దరఖాస్తు తీసుకున్నారు. ఈ రోజు సచివాలయం వద్ద ఎఫ్ఎంసీ ధ్రువపత్రం అందించారు.

– గాడి సత్తిబాబు, ఆర్లి గ్రామం, కె.కోటపాడు మండలం

ఎనిమిది పత్రాలు అందుకున్నా..



జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎనిమిది ధ్రువీకరణ పత్రాలు తీసుకున్నా. గతంలో వీటి కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చేది. ఇప్పుడు మా వద్దకే వలంటీర్లు వచ్చి దరఖాస్తులు తీసుకుని, ఉచితంగా ధ్రువీకరణ పత్రాలు అందించారు.

– షేక్ అబ్బుల్,తామరం, మాకవరపాలెం మండలం

థాంక్యూ సీఎం సార్..



ఆధార్ కార్డు కోసం రెండు నెలలుగా తిరుగుతున్నా. జగనన్న సురక్ష కోసం తెలుసుకుని వలంటీర్‌ను కలిశాను. అధికారులు పిలిచి ఆధార్ కార్డుతో పాటు 4 కుల, 4 ఆదాయ ధ్రువ పత్రాలు అరగంటలో ఇచ్చారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి థాంక్యూ సీఎం సార్ అంటూ మెసేజ్ కూడా చేశాను.

– ముచ్చకర్ల నాయుడు, పి.పొన్నవోలు

అన్ని వర్గాలకూ సంక్షేమ ఫలాలు

- 'గడప గడపకు మన ప్రభుత్వం'లో ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ



28వ వార్డులో సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందిస్తున్న ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్



వై.బి.పట్నంలో ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ

రోలుగుంట: అన్ని వర్గాల ప్రజల సంక్షేమాన్ని కాంక్షిస్తూ నాలుగేళ్లుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పారదర్శన పాలన అందిస్తున్నారని ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ అన్నారు. మండలంలోని వడ్డిప గ్రామంలో సర్పంచ్ కర్రి రాము, వై.బి.పట్నంలో మాజీ సర్పంచ్ తమటపు సత్యం నాయుడు శనివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాలను నిర్వహించారు. ఎంపీపీ యర్రంశెట్టి శ్రీనివాసరావుతో కలిసి ధర్మశ్రీ ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. చెప్పిన సమయానికే సంక్షేమ పథకాలు అందుతున్నాయని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. సచివాలయం, వలంటీర్ విధానం బాగుందని, దీన్ని ఏర్పాటు చేసిన జగన్‌బాబు మరో నాలుగు దఫాలు ముఖ్యమంత్రి కావాలని, ధర్మశ్రీని మంత్రిగా చూడాలని ఉందని ప్రజలు అనడంతో ధర్మశ్రీ ఉప్పొంగిపోయారు. వై.బి.పట్నం గిరిజన గ్రామంలో గిరిజనులందరూ స్థానిక నాయకుడు బాలరాజు ఆధ్వర్యంలో కరణం ధర్మశ్రీకి బ్రహ్మరథం పట్టారు. ఆయన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గిరిజనాభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఎంతగానో తోడ్పాటు అందిస్తున్నారని, ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పలు గ్రామాల సర్పంచ్‌లు బగుడు వెంకటరమణ, ఉలబాల రాము, మాజీ సర్పంచ్‌లు కుంచంగి హరిబాబు తదితర నాయకులు, ఏఈలు ప్రేమానందం, రాజు, ఏపీవో సూర్యామణి, ఏపీఎం సాధన పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

28వ వార్డులో గడప గడపకు..

నర్సీపట్నం: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రతి ఇంటికి నవరత్న పథకాలు చేరాయని ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అన్నారు. మున్సిపాలిటీ 28వ వార్డులో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి పథకాలను వివరించి, బుక్‌లెట్ అందించారు. దశల వారీగా అభివృద్ధి పనులు చేపడతామని ఎమ్మెల్యే ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, వైస్ చైర్మన్లు కోనేటి రామకృష్ణ, తమరాన అప్పలనాయుడు, పార్టీ అధ్యక్షులు ఏకాశివ, సచివాలయాల కన్వీనర్ తమరాన శ్రీను, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు షేక్ ఉన్నీషాబేగం, కర్రి శ్రీనివాసరావు, ఏఎంసీ వైస్‌చైర్మన్ మళ్ల గణేష్ పాల్గొన్నారు.

ప్రతి గడపకూ సురక్షిత జలం

- డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు



ఎం.కృష్ణాపురంలో మహిళలకు పథకాల లబ్ధిని వివరిస్తున్న డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు

మాడుగుల: నియోజకవర్గంలోని ప్రతి గడపకూ సురక్షిత జలం అందించడానికి నిధులు మంజూరయ్యాయని డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు తెలిపారు. ఎం.కృష్ణాపురంలో రూ.50 లక్షలతో, వీజే పురంలో రూ.30 లక్షలతో ఇంటింటికీ కుళాయిల పనులు జరుగుతున్నాయని చెప్పారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని ఎం.కృష్ణాపురం, ఒమ్మలి జగన్నాథపురం గ్రామాల్లో ఆయన పర్యటించారు. వొమ్మలి గ్రామ శివారు కళ్లాలు వద్ద నివసించే వారి వద్దకు బైక్‌పై వెళ్లి ప్రభుత్వ పథకాల లబ్ధిని వివరించారు. ఎం.కృష్ణాపురంలో పొలాలుకు గ్రావెల్ రోడ్డు నిర్మిస్తానని హామీ ఇచ్చారు. మానసిక దివ్యాంగ బాలిక గుమ్మిడి రాముకు అండగా ఉంటానని భరోసా కల్పించి కొంత నగదు ఆర్థిక సాయం అందజేశారు. చదువులో ప్రతిభ చూపిస్తున్న ప్రాథమిక పాఠశాల చిన్నారికి నగదు బహుమతి అందించారు. ఇల్లు మంజూరు కాలేదని కొంత మంది మహిళలు ఆయన దృష్టికి తీసుకురాగా.. అర్హులందరికీ ఇళ్లు మంజూరు చేయాలని గృహ నిర్మాణ శాఖ అధికారులకు సూచించారు. వీజే పురంలో రెండు డ్వాక్రా గ్రూపులకు ఆసరా పెండింగ్‌లో ఉంటే వెంటనే సరి చేయించారు.

ఎం.కృష్ణాపురంలో రోడ్డు ప్రారంభం

మండలంలోని గాదిరాయి నుంచి ఎం.కృష్ణాపురానికి సుమారు రూ.90 లక్షలతో రెండు కిలోమీటర్ల మేర నిర్మించిన రోడ్డు శిలాఫలకాన్ని డిప్యూటీ సీఎం బూడి ఆవిష్కరించి ప్రారంభించారు. రానున్న కాలంలో నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికీ పక్కా రోడ్డు నిర్మింపజేస్తానని హామీ ఇచ్చారు. ఎం.కృష్ణాపురంలో రూ.10 లక్షలతో నిర్మించిన అంగన్‌వాడీ కేంద్ర భవనాన్ని బూడి ప్రారంభించారు. వీజే పురం, ఎం.కృష్ణాపురం గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో నిర్వహించిన సీమంతాల్లో ఆయన పాల్గొని గర్భిణులను ఆశీర్వదించారు. ఎంపీపీ వేమవరపు రామధర్మజ, వైస్ ఎంపీపీ తాళ్లపురెడ్డి వెంకట రాజారామ్, మాడుగుల నియోజకవర్గ పరిశీలకుడు ఉరుకోటి అప్పారావు, సర్పంచ్ మొల్లి రాజ్యలక్ష్మి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

రైతులు కోరిన వరి విత్తనాలివ్వండి

రోలుగుంట: ఖరీఫ్ సాగుకు రైతు కోరిన వరి విత్తనాలను పంపిణీ చేయాలని మండల వ్యవసాయాధికారి ఎస్.విజయలక్ష్మిని ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ ఆదేశించారు. వడ్డిప గ్రామంలో ప్రభుత్వం రాయితీపై ఇస్తున్న వరి విత్తనాల కార్యక్రమాన్ని శనివారం రోలుగుంట పీఏసీఎస్ అధ్యక్షుడు కరణం ధర్మశ్రీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన వ్యవసాయాధికారి విజయలక్ష్మిని రైతులకు అందించేదుకు వచ్చిన వరి విత్తనాలు, మొలక శాతంపై చర్చించారు. సోమవారం నాటికి అన్ని రకాల విత్తనాలను ప్రాంతాల వారీగా సమీప ఆర్బీకేల ద్వారా రైతులకు అందిస్తామన్నారు.

నాలుగు ట్రాక్టర్ల సీజ్

చోడవరం రూరల్: అనుమతులు లేకుండా కంకరమట్టిని తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లను చోడవరం పోలీసులు సీజ్ చేసి, రూ.20 వేలు జరిమానా విధించారు. శుక్రవారం రాత్రి గస్తీ కాస్తున్న సమయంలో నరసాపురం వద్ద నాలుగు ట్రాక్టర్లలో కంకరమట్టి తరలిస్తుండగా తనిఖీ చేశారు. అనుమతి పత్రాలు లేకపోవడంతో స్వాధీనం చేసుకుని శనివారం తహసీల్దార్‌కు అప్పగించామని సీఐ శ్రీనివాసరావు తెలిపారు.

రెండు గడ్డివాముల దగ్ధం



బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేస్తున్న అనురాధ

కె.కోటపాడు : ఎ.భీమవరంలో ఇద్దరు రైతులకు చెందిన గడ్డివాములు శనివారం దగ్ధమయ్యాయి. గ్రామానికి చెందిన తర్రా సోమునాయుడు, పినిశెట్టి అచ్చిబాబులకు చెందిన గడ్డివాములు ప్రమాదవశాత్తూ అగ్నికి ఆహుతయ్యాయి. చోడవరం అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు. వైఎస్సార్‌సీపీ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు, జెడ్పీటీసీ సభ్యురాలు ఈర్లె అనురాధ బాధిత రైతులను పరామర్శించి, ఒక్కొక్కరికీ రూ.5వేల చొప్పున ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తర్రా సన్యాసమ్మ, తర్రా శేషు, మోహన్‌రావు, చంద్రరావు ఉన్నారు.

బ్రహ్మలింగేశ్వరస్వామి ఆలయ చైర్మన్‌గా చినబాబు



ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులతో ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్

నర్సీపట్నం: మున్సిపాలిటీ పరిధి బలిఘట్టంలోని శ్రీబ్రహ్మలింగేశ్వరస్వామి ఆలయ ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం శనివారం ఆలయ ప్రాంగణంలో జరిగింది. ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ సమక్షంలో మండలి సభ్యుల చేత దేవదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసచార్యులు ప్రమాణ స్వీకారం చేయించారు. ఆలయ కమిటీ చైర్మన్‌గా శెట్టి చినబాబు, డైరెక్టర్లుగా లోవరాజు, దేవాడ లక్ష్మి, బర్ల అపర్ణ, గణేష్, గుడాల కన్నాలమ్మ, మాచిరాజు అనిత విజయలక్ష్మి, ఆలయ ప్రధాన అర్చకులు కొంతలంక ఈశ్వరరావు ప్రమాణం చేశారు. వీరిని ఎమ్మెల్యే శాలువలతో సత్కరించి మాట్లాడారు. ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించాలని కమిటీ సభ్యులకు సూచించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, వైస్ చైర్మన్లు కోనేటి రామకృష్ణ, తమరాన అప్పలనాయుడు, మాజీ చైర్‌పర్సన్ గుడబండి ఆదిలక్ష్మి, సత్యనారాయణ స్వామి దేవస్థానం చైర్మన్ శెట్టి మోహన్, దుర్గామల్లేశ్వరస్వామి ఆలయ చైర్మన్ చెరుకూరి సత్యనారాయణ, పార్టీ పట్టణ అధ్యక్షుడు ఏకాశివ, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు షేక్ ఉన్నీషా బేగం, కర్రి కనకమహాలక్ష్మి, కౌన్సిలర్ వీరమాచినేని జగదీశ్వరి, కోఆప్షన్ సభ్యులు షేక్ రోజా, ఏఎంసీ వైస్‌చైర్మన్ మళ్ల గణేష్, ఏఎంసీ డైరెక్టర్లు సమ, లోకవరపు శారద, పార్టీ నాయకులు చిటికెల కన్నబాబు, మామిడి శ్రీను పాల్గొన్నారు.

20 హెక్టార్లలో సూక్ష్మ సాగుకు కలెక్టర్ ఆమోదం

నాతవరం: సూక్ష్మ సాగు నీటి వనరులు పథకం కింద రైతులకు రాయితీపై యూనిట్లు మంజూరుకు సంబంధించి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలన చేస్తున్నామని సూక్ష్మసాగునీటి వనరులు పథకం జిల్లా ప్రాజక్టు డైరెక్టరు జి.వి.లక్ష్మి తెలిపారు. శనివారం గాంధీనగరంలో జగనన్న లేఅవుట్లలో నిర్మిస్తున్న ఇళ్లను ఆమె పరిశీలించారు. తర్వాత చమ్మచింత గ్రామ సచివాలయం వద్ద నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొని పలు అంశాలపై ప్రజలకు వివరించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో ఈ ఏడాది సూక్ష్మసాగు నీటి వనరులు పథకంలో 1200 హెక్టార్లలో బిందు తుంపర్ల సేద్యం చేసేందుకు లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. నిబంధనలు ప్రకారం ఉన్న దరఖాస్తుదారులకు 20 హెక్టార్లలో సాగు చేసేందుకు కలెక్టరు అనుమతి ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మైనం శ్రీనాగగోపి, ఎంపీడీవో హనుమంత రావు, జేఈ జోగారావు పాల్గొన్నారు.

26 మందికి వైఎస్సార్ అభయహస్తం పెన్షన్లు

కె.కోటపాడు: గొండుపాలెంలోని డ్వాక్రా సంఘాల్లో సభ్యులుగా ఉండి 60 ఏళ్లు నిండిన 26 మందికి వైఎస్సార్ అభయహస్తం పింఛన్లు మంజూరయ్యాయి. ఈ లబ్ధిదారులకు గ్రామ సర్పంచ్ బండారు కనకమల్లీశ్వరి, ఎంపీటీసీ వంటాకు నారాయణమ్మల చేతుల మీదుగా శనివారం సచివాలయంలో పింఛన్ నగదు అందించారు. డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు ఆదేశాలతో వీరికి అభయహస్తం ఫించన్‌లు మంజూరైనట్లు సర్పంచ్ కనకమల్లీశ్వరి చెప్పి.. ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. వైఎస్సార్‌సీపీ నాయకుడు బండారు లక్ష్మణరావు, మాజీ సర్పంచ్ వంటాకు శ్రీను, మాజీ గోవాడ సుగర్ ఫ్యాక్టరీ డైరెక్టర్ దొగ్గ ఉమాశంకర్ పాల్గొన్నారు.

బెన్నవోలులో పది మందికి..

చోడవరం రూరల్: మండలంలోని బెన్నవోలులో పది మందికి అభయహస్తం పెన్షన్లు మంజూరయ్యాయి. లబ్ధిదారులకు శనివారం పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ మూడెడ్ల శంకరరావు పెన్షన్లను అందచేశారు. పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ నెట్ల రమణబాబు, వైఎస్సార్ సీపీ నాయకులు మూడెడ్ల సుధీర్, మజ్జి రమణబాబు, చింతల గణేష్, వలంటీర్ శ్యామల పాల్గొన్నారు.

చురుగ్గా పింఛన్ల పంపిణీ



అనకాపల్లి ఆస్పత్రిలో సంతోషికి పింఛన్ అందిస్తున్న గణేష్

బుచ్చెయ్యపేట: వైఎస్సార్ పెన్షన్ కానుక పంపిణీ కార్యక్రమం శనివారం చురుగ్గా చేపట్టారు. బుచ్చెయ్యపేట మండలంలోని గంగాదేవిపేట, లోపూడి మొదలగు గ్రామాల్లో వలంటీర్లు వేకువజాము నుంచి లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్ సొమ్ము అందించారు. మండలంలో తొలి రోజు 80 శాతం పింఛన్లు పంపిణీ చేశారు.

ఆస్పత్రికి వెళ్లి.. పింఛన్ అందజేత

కె.కోటపాడు: అనకాపల్లి ఎన్టీఆర్ ఆస్పత్రికి సొంత ఖర్చులతో వెళ్లి అక్కడ వైద్యం పొందుతున్న దివ్యాంగురాలు లెక్కల సంతోషికి వారాడ గ్రామ వలంటీర్ చిరికి గణేష్ పింఛన్‌నగదు అందించాడు. వారాడ శివారు చిరికివానిపాలేనికి చెందిన లెక్కల సంతోషి మూగ, వినికిడి లోపం కారణంగా పింఛన్ పొందుతోంది. ఈమెకు గత నెల 29న అనకాపల్లి ఎన్టీఆర్ ఆస్పత్రిలో ప్రసవం జరిగింది. వలంటీర్ గణేష్ ఆస్పత్రికి వెళ్లి ఆమె వేలిముద్ర వేయించుకొని రూ.3 వేల పింఛన్ సొమ్ము అందించాడు. గణేష్‌ను గ్రామ సర్పంచ్ గొర్రుపోటు సౌజన్య, వైస్ ఎంపీపీ లెక్కల నాగ విజయలక్ష్మి అభినందించారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
నర్సీపట్నం డివిజన్:
నర్సీపట్నం : 9010234557
చోడవరం : 9010210265
మాడుగుల : 9010546644
Office mail : sakshiadvtvsp@gmail.com